**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 16.11.2025** **సమయం:18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించాక పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొనడానికి సిపి రాధాకృష్ణన్ మొదటిసారి హైదరాబాద్ కు విచ్చేశారు.
2. ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే అవకాశం రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ అన్నారు.
3. రాష్ట్రవ్యాప్తంగా ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.
4. రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హారీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

......................................................

**హారీష్ రావు :**

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే హారీష్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీమంత్రి హారీష్ రావు అన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు దాదాపు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసిందని

ఆయన విమర్శించారు. వాటిలో కొన్ని బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయనన్నారు. సిద్దిపేట జిల్లా, చిన్న కోడూరు మండలం, మల్లారం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఈ రోజు పరిశీలించారు.

డెస్క్

**ఎకో టూరిజం :**

రాష్ట్రవ్యాప్తంగా ఎకో టూరిజం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అటవీ క్షేత్రాలలో అగ్ని నివారణ, మౌలిక వసతుల కల్పన పై మంత్రి ఈ రోజు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అడవుల పరిరక్షణే లక్ష్యంగా అగ్ని ప్రమాదాల కట్టడికి తగిన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. అటవీ ప్రాంతాల్లో అగ్ని కీలలను నిలువరించడానికి, అగ్ని ప్రమాదాల కట్టడికి గిరిజనులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని ఆమె అన్నారు.

డెస్క్

**బిర్సా ముండా:**

హైదరాబాదులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు జరుగుతున్నాయి. ట్యాంక్ బండ్ పై గిరిజన గౌరవ దినోత్సవ ర్యాలీని వివేకానంద విగ్రహం నుంచి కొమరం భీమ్ విగ్రహం వరకు పార్టీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు పాల్గొన్నారు. ఆదీవాసీల హక్కుల కోసం బిర్సీ ముండా చూపిన తెగువ, ధైర్యం ఎనలేనిదని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

డెస్క్

**రాష్ట్రపతి పర్యటన :**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 న హైదరాబాద్ లో పర్యటిస్తారు. 21 మధ్యాహ్నం ఒంటి గంట 10 నిమిషాలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా రాజ్

భవన్ కు వెళతారు.  ఆ రోజు సాయంత్రం 4 గంటలకు జరిగే భారతీయ కళా మహోత్సవంలో ఆమె పాల్గొంటారు. ఈనెల 22 తేదీన పుట్టపర్తి వెళ్ళి సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో రాష్ట్రపతి పాల్గొంటారు.

డెస్క్

**ఫీజు రీయింబర్స్ మెంట్ :**

ఫీజు రీయింబర్స్ మెంట్ ను అనర్హులు పెద్ద ఎత్తున పొందుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇన్ కమ్ సర్టిఫికెట్ దరఖాస్తు చేయాలంటే రేషన్ కార్డు ను తప్పనిసరిగా జతపరచాలని ప్రభుత్వం నిబంధనలను విధించింది. ఇక పై రేషన్ కార్డు ఉంటేనే ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జారీ చేస్తారు.

డెస్క్

**రాజ్యాంగం :**

ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే అద్భుతమైన అవకాశం రాజ్యాంగం ద్వారా పౌరులకు సంక్రమించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగాన్ని అంబేద్కర్ ఒక స్థిరపత్రంగా కాకుండా కాలానుగుణంగా మార్చుకోవడానికి సవరణ విధానాలను పొందుపరిచి తన దార్శనిక దృష్టిని చాటుకున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని దేశానికి అంకితం చేసే సందర్భంలో అంబేద్కర్ చేసిన కీలక ప్రసంగం న్యాయవాదులకు స్ఫూర్తివంతం కావాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సం. లు పూర్తి అయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని మంగళగిరిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.  ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి యస్ ఠాకూర్ పాల్గొన్నారు.

డెస్క్

**క్యాబినెట్ మీటింగ్ :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రేపు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది.ఈ సమావేశం లో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన అంశాలను చర్చించే అవకాశం ఉంది.

డెస్క్

**కూరగాయల సాగు ఎంపిక :**

రాష్ట్రంలో కూరగాయల కొరత అధిగమించేందుకు ప్రభుత్వం కొత్త పథకానికి రూపకల్పన చేసింది. ఈ మేరకు తొలి దశ క్రింద రాష్ట్రవ్యాప్తంగా గద్వాల్ సహా ఎంపిక చేసిన 14 జిల్లాలో 10 వేల ఎకరాల సాగు విస్తీర్ణం పెంచాలని లక్ష్యంగా నిర్ణయించారు. దీనితో పాటు వర్మి కంపోస్ట్ బెడ్లు, సాగుకు అవసరమయ్యే ప్లాస్టిక్ ట్రేలు, ఇతర సామాగ్రిని అందిస్తారు.

జోగులాంబ గద్వాల్ జిల్లా పిటిసి

**చేప పిల్లలు :**

మత్స్య కారుల సంక్షేమమే ధ్యేయంగా ఈ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల చెరువుల్లో 84 కోట్ల చేప పిల్లలు, 10 కోట్ల రొయ్య పిల్లలు వదలేందుకు ప్రణాళికలు సిద్దం చేసినట్లు పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈరోజు ధర్మసాగర్ రిజార్వాయర్ లో 12లక్షల చేప పిల్లలను వదిలిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా పీటీసి

**సింగరేణి :**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు భద్రాది కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం లో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి సంస్థ CMD బలరామ్ నాయక్, జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రారంభించారు. ఈ జాబ్

మేళాలో 65 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అర్హతలను పరీక్షించి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ మేళాలు నిరుద్యోగుల పాలిట వరాలుగా మారాయని అన్నారు.

**బైట్.... కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే**

PTC-B. KGM

**తుమ్మిడి హట్టి :**

తుమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ నిర్మించి గ్రావిటీ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్టు కు నీటిని తరలించాలనే ప్రతిపాదన విషయంలో సమగ్ర కార్యాచరణ చేపడతామని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం అన్నారు. మంచిర్యాలలో తెలంగాణ జన సమితి ప్లీనరీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. సింగరేణి ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కార్మికుల పక్షాన నిలబడి తెలంగాణ జన సమితి పోరాటాలు చేసిందన్నారు.

**సౌండ్ బైట్ ......... కోదండరాం తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు**

పీటీసీ మంచిర్యాల జిల్లా

హన్మకొండ స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించిన మంత్రి

క్రీడా పాఠశాలలో చదువుకునే విద్యార్థులు క్రీడలలో పట్టు సాధించి అంతర్జాతీయంగా, జాతీయంగా దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు నిలుపైన ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయడం ఒక శుభ పరిణామమని క్రీడలు యువజన శాఖల మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. హనుమకొండ లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ క్రీడా పాఠశాల సెంటర్ ఫర్

ఎక్సలెన్స్ ను నేడు క్రీడలు, యువజన శాఖల మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

వరంగల్ జిల్లా పీటీసి

**ప్రదానోత్సవం :**

రామోజీరావు జయంతి సందర్భంగా రామోజీ ఎక్స్ లెన్స్ జాతీయ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఈరోజు సాయంత్రం రామోజీ ఫిల్మ్ సిటీ లో నిర్వహించనున్నారు. సమాజ హితమే లక్ష్యంగా, వివిధ రంగాల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తోన్న ఏడుగురికి ఈ పురస్కారాలను ఉపరాష్ట్రపతి సి పి రాధాకృష్ణన్ ప్రదానం చేస్తారు. ఉపరాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించాక ఆయన మొదటిసారిగా హైదరాబాద్ కు విచ్చేశారు. పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి హాజరు కావడం కోసం ఉపరాష్ట్రపతి కొద్ది సేపటి క్రితం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు.

డెస్క్